షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ ఆదివారం 1 డిసెంబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Sunday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-

# అభివృద్ధిని అడ్డుకోవద్దు



- బీఆర్ఎస్ మోసం చేసింది..
- రైతులకు పండుగ తెచ్చాం..
- కేసీఆర్, మోదీకి సీఎం రేవంత్ సవాల్
- కేసీఆర్‌కు వెయ్యి ఎకరాల ఫామ్ హౌస్ ఉండొచ్చు...
- పరిశ్రమల కోసం భూసేకరణ చేయవద్దా?
- పరిశ్రమ కోసం 1,300 ఎకరాలు సేకరించవద్దా? అని నిలదీత
- రైతుల కోసం 54 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశామన్న సీఎం
- బూర్గుల తర్వాత ఇన్నాళ్లకు పాలమూరు బిడ్డకు సీఎంగా అవకాశం వచ్చిందన్న రేవంత్ రెడ్డి

**మహబూబ్‌నగర్**

కేసీఆర్‌కు గజ్వేల్‌లో వెయ్యి ఎకరాల ఫామ్ హౌస్ ఉందని, కానీ పరిశ్రమల కోసం 1,300 ఎకరాల భూమి మాత్రం సేకరించవద్దా? అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. మాయమాటలు చెప్పే వారి మాటలు నమ్మి అభివృద్ధిని అడ్డుకోవద్దని పిలుపునిచ్చారు. రైతు బిడ్డగా పాలమూరు రైతుల కష్టాలు తనకు తెలుసునని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. రైతులు ప్రతిపక్షాల ట్రాప్‌లో పడవద్దని అన్నారు. రుణమాఫీపై చర్చకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సిద్ధమా అని సవాల్ విసిరారు. ఇవాళ(శనివారం) మహబూబ్‌నగర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. అమిస్తాపూర్‌లో రైతు పండుగ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా రైతు రుణమాఫీ నిధులు విడుదల చేసిన తర్వాత సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. రైతుల కోసం రూ.54 వేల కోట్లు ఖర్చు పెట్టామని అన్నారు. రైతుల కోసం ఇంకా కేటాయించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. గతేడాది నవంబర్ 30వ తేదీన అసెంబ్లీ ఎన్నికలు జరిగాయని తెలిపారు. దొరల గడీలను కూల్చారని చెప్పారు. పాలమూరులో కృష్ణమ్మ పారుతున్నా ప్రజల కష్టాలు తీరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి కోసం ముంబై, హైదరాబాద్‌కు వలసలు పోయే పరిస్థితి ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. డెబ్బై ఏళ్ల తర్వాత వచ్చిన అవకాశాన్ని పోగొట్టుకోవద్దని విజ్ఞప్తి చేశారు. రైతుల కోసం తమ ప్రభుత్వం ఇప్పటి వరకు 54 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిందన్నారు. రైతులను అన్ని విధాలుగా ఆదుకున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. నవంబర్ - మిగతా3లో




## బీభత్సం సృష్టిస్తున్న ఫెంచల్

- ఫెంగల్ ప్రభావంతో భారీ వర్షాలు..
- హైదరాబాద్ నుంచి విమానాలు బంద్
- ఈ ఫెంగల్ తుఫాను కారణంగా భారీ వర్షాలు
- ఏపీ తిరుపతిలోనూ విమానాల రాకపోకలపై ప్రతికూల ప్రభావం
- దాంతో హైదరాబాద్ నుంచి నడవాల్సిన విమానాలు రద్దయ్యాయి.

**హైదరాబాద్**

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తీవ్ర తుఫానుగా మారింది. ఈ తుఫాను ఇవాళ పుదుచ్చేరికి దగ్గరలో తీరం దాటుతుందని వాతావరణశాఖ అంచనా వేసింది. ఈ ఫెంగల్ తుఫాను కారణంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో చెన్నైలోని విమానాశ్రయాన్ని అధికారులు మూసివేశారు. అలాగే, ఏపీ తిరుపతిలోనూ విమానాల రాకపోకలపై ప్రతికూల ప్రభావం పడింది. దాంతో హైదరాబాద్ నుంచి నడవాల్సిన విమానాలు రద్దయ్యాయి. హైదరాబాద్ నుంచి తిరుపతికి వెళ్లాల్సిన - మిగతా3లో

## షార్ట్ బ్రేక్

- కలకలం రేపుతున్న కేటీఆర్ ట్వీట్
- రాజకీయాల నుంచి కొన్ని రోజుల పాటు బ్రేక్ తీసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిర్ణయం
- కొన్నిరోజుల పాటు రాజకీయాల నుంచి బ్రేక్ తీసుకోవాలని అనుకుంటున్నానని.. దీని కారణంగా ప్రత్యర్థులు మిస్ అవ్వరు కదా అంటూ పోస్టు
- దీక్షా దివస్ కార్యక్రమాన్ని వివిధ జిల్లాలకు ఇన్‌ఛార్జ్‌లను పెట్టి ప్రతి గ్రామ కార్యకర్త పాల్గొనేలా ప్లాన్



**హైదరాబాద్**

రాజకీయాల నుంచి కొన్ని రోజుల పాటు బ్రేక్ తీసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిర్ణయించారు. ఎన్నికలు మొదలుకొని తీరిక లేకుండా రాజకీయాల్లో బిజీగా ఉన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కీలక నిర్ణయం తీసుకున్నారు. కొన్ని రోజుల పాటు రాజకీయాలకు దూరంగా ఉండాలని భావిస్తున్నారు. - మిగతా3లో




## అల్వాల్ మెయిన్ రోడ్డు ఫుట్ పాత్‌ను ఆక్రమించిన దుకాణాల పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన అల్వాల్ పోలీసులు



**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి నవంబరు 30**

జీహెచ్ఎంసి అధికారులు ఇల్లీగల్ ఎన్రోచ్మెంట్ సిబ్బంది సమన్వయంతో గోదావరి హెూమ్స్ మెయిన్ రోడ్డు నుంచి భాగ్యలక్ష్మి కాలనీ మెయిన్ రోడ్డు వరకు ఫూట్ పాత్ పై అక్రమ ఆక్రమణలు, రోడ్లపై ఉన్న అడ్డంకుల తొలగింపు పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించినట్లు అల్వాల్ ట్రాఫిక్ సిఐ నాగరాజు తెలిపారు . ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి సిబ్బంది మరియు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# బీఆర్ఎస్, బీజేపీలు చేస్తున్న అబద్ధాలను తిప్పికొట్టాలి



- కష్టపడిన అవకాశం
- పార్టీ కేడర్‌కు పీసీసీ చీఫ్ కీలక సూచన
- కష్టపడిన నాయకులకు పార్టీలో తప్పకుండా గుర్తింపు ఉంటుంది
- రానున్న రోజుల్లో పార్టీలోని నేతలకు అన్ని రకాల పదవులల్లో అవకాశం కల్పిస్తాం
- అడ్డగోలుగా అక్రమాలకు పాల్పడి రాష్ట్రాన్ని నాశనం చేసిన చరిత్ర బీఆర్ఎస్ వాళ్ళది
- బీఆర్ఎస్ నేతలు రూ.8 లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాళా తీయించారు

**హైదరాబాద్**

పార్టీలోని కింద స్థాయి నాయకుల కష్టంతోనే రాష్ట్రంలో అధికారంలోకి వచ్చామని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు (టీపీసీసీ) మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. కష్టపడిన నాయకులకు పార్టీలో తప్పకుండా గుర్తింపు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. రానున్న రోజుల్లో పార్టీలోని నేతలకు అన్ని రకాల పదవులల్లో అవకాశం కల్పిస్తామన్నారు. శనివారం గాంధీభవన్‌లో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని ఇష్టం వచ్చినట్లు దోచుకున్నారంటూ బీఆర్ఎస్ నేతలపై ఆయన మండిపడ్డారు. అడ్డగోలుగా అక్రమాలకు పాల్పడి రాష్ట్రాన్ని నాశనం చేసిన చరిత్ర బీఆర్ఎస్ వాళ్ళదని ఆయన విమర్శించారు. బీఆర్ఎస్ నేతలు రూ.8 లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాళా తీయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన అన్ని రకాల హామీలను నెరవేర్చేందుకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్ని మంచి పనులు చేసిన.. బీఆర్ఎస్ నేతలు మనపై అబద్దాలు ప్రచారం చేస్తూ రాజకీయంగా పబ్బం గడుపుకొంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం చేసిన మంచి పనులను - మిగతా3లో

## మీ అనుమానాలు నివృత్తి చేస్తాం



- కాంగ్రెస్ ప్రతినిధులకు ఈసీ పిలుపు
- ఆ పార్టీ ప్రతినిధి బృందాన్ని డిసెంబర్ 3న తమను కలవాలి
- ఎన్నికలు ప్రతి దశలోనూ పారదర్శకంగా జరిగాయి
- కాంగ్రెస్ ప్రతినిధుల అనుమానాలను వినడంతో పాటు రాతపూర్వకంగా సమాధానం ఇస్తాం"



## పోటీ అంశాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమతుల్యత పాటించాలి

- సమాఖ్య నిర్మాణంలో, పతి భాగం ప్రతి భాగం దాని గుర్తింపు, అధికార పరిధిని కలిగి ఉండేలా చూసుకోవాలి
- ఒక రాష్ట్రం ఏకపక్షంగా కేంద్ర ప్రభుత్వ అధికారులను అరెస్టు చేయాలని నిర్ణయించుకుంటే.. అది రాజ్యాంగ సంక్షోభానికి దారి తీస్తుంది
- ఈ పోటీ అంశాల మధ్య సమతుల్యతను సాధించేందుకు ఇరుపక్షాల వాదనలు పరిశీలిస్తాం

వెలుగు
ఆదివారం 1
డిసెంబర్ 2024

## ఎఐఎస్ఎఫ్ ఎస్ఎఫ్ఐ వామపక్ష

# విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలు బంద్





**ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరుగుతున్న పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం**

**ఫుడ్ పాయిజన్ తో చనిపోయిన విద్యార్థులకు ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి...**

**రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలి**

**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ టౌన్ ప్రతినిధి నవంబరు 30** ఏఐఎస్ఎఫ్ ఎస్ఎఫ్ఐ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో హుజురాబాద్ మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో బంద్ కార్యక్రమం నిర్వహించారు . అనంతరం వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కేశబోయిన రాము యాదవ్, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు గజ్జేల సందీప్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దానిలో భాగంగా గత కొన్ని నెలలుగా జరుగుతున్న ప్రభుత్వం ఇప్పటివరకు కూడా పట్టించుకోకుండా నిమ్మకు నీరు ఎత్తి నట్లు పరిస్థితి ఉందని దానిలో భాగంగా ఇప్పటివరకు 942 మంది అనారోగ్యంతో హాస్పిటల్ లో ఉన్నారు విద్యార్థులు కూడా చనిపోతున్నారు చనిపోయిన విద్యార్థులకు సంబంధించిన పట్టించుకోకుండా దుర్మార్గమైన పాలన కాంగ్రెస్ ప్రభుత్వం సాధిస్తుందని అదే విధంగా ఫుడ్ పాయిజన్ తో చనిపోయిన విద్యార్థులను వారి కుటుంబాలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఎఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశారు అదేవిధంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు కనీసం చదువుకోవడానికి తరగతి గదులు మరుగుదొడ్లు శుభ్రంగా లేవని, మధ్యాహ్న భోజనం ఆరు బయట చేయడంతో ఇబ్బందులకు గురవుతున్నారు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంపై ప్రత్యేక దృష్టి సాధించాలని వారు డిమాండ్ చేశారు దాంతోపాటు మధ్యాహ్న భోజనం వండేవాళ్ళకు బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో వంట వండడానికి వంట గదుల సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని ఇన్ని సమస్యలు కళ్లెదుటే కనిపిస్తున్నా పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్యార్థులకు అనేక రకాలైన సౌకర్యాలు కల్పిస్తామని హాస్టల్ లు ఏర్పాటు చేస్తామని నమ్మించి విద్యార్థులను మోసం చేసిన ఈ ప్రభుత్వానికి టిఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుందని విద్యార్థి సంఘాల నేతలు హెచ్చరించారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి చనిపోయిన కుటుంబాలను ఆదుకోవాలని దాంతోపాటు హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని విద్యారంగంపై ప్రత్యేక దృష్టి సాధించాలని డిమాండ్ చేశారు లేని యెడల వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన, పోరాటాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి రాంపేల్లి రోహిత్, మండల నాయకులు రాహుల్, ఎస్ఎఫ్ఐ మండల నాయకులు నితిశ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ఆశా లకు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

**బిఆర్టీయు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు**



**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి నవంబర్ 30:** ఆశా వర్కర్లు కు గడిచిన సంవత్సరం నుండి పెండింగ్ లో ఉన్న లెప్రసి సర్వే పల్స్ పోలియో టిబి సర్వే డబ్బులు వెంటనే చెల్లించాలని బిఆర్టీయు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు ఆశా వర్కర్ల అధ్యక్షురాలు కలువాల లలిత డిమాండ్ చేశారు. తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (బిఆర్టీయు అనుబంధ) సంఘం ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా డిఎం అండ్ హెచ్ ఓ సాంబశివరావుకు శనివారం వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా బిఆర్టీయు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు ,ఆశా వర్కర్ల అధ్యక్షురాలు కలువాల లలిత మాట్లాడుతూ పెండింగ్ బిల్లులు ఇవ్వకుండానే మళ్లీ సర్వే చేయాలని చెప్పడం సరికాదన్నారు. సర్వే కు ఉపయోగించే రిజిస్టర్ లు ప్రభుత్వమే సరఫరా చేయాలని పేర్కొన్నారు.జాబ్ చార్ట్ లో లేని పనులను ఆశా వర్కర్ల చే వైద్యాధికారులు చేయిస్తున్నారని తక్షణమే వాటిని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. సబ్ సెంటర్ డ్యూటీలు ఆశా ల పరిధిలో లేకపోయినా ఒకవైపు డ్యూటీలు వేసి మరోవైపు సర్వేలు చేయాలని, ఫీల్డ్ లో ఉండాలని చెప్పటం వల్ల మానసిక పని ఒత్తిడికి గురవుతున్నారని అన్నారు. సబ్ సెంటర్ డ్యూటీ లు తమ పరిధిలోకి రాదని తేల్చి చెప్పిన ఆశా వర్కర్లకు జీతాలు చేయడం లేదని ఇది సరైన పద్ధతి కాదని అన్నారు. ఇది ఇలానే మళ్లీ పునరావృతమైతే డిఎం అండ్ హెచ్ ఓ ఆఫీసు ముట్టడిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో అనిత సంధ్య మల్లీశ్వరి శమ సాలమ్మ సునీత మంజుల రేఖా తదితరులు పాల్గొన్నారు.

## రైతు, సైనికుడి ఆవశ్యకతను పిల్లలకు తెలియజేస్తూ ఫుడ్ ఫెస్ట్

**- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**






**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి నవంబరు 30:** 131వ - కుత్బుల్లాపూర్ డివిజన్ మాణిక్య నగర్ లోని శ్రీనిధి గ్లోబల్ స్కూల్ లో "జై కిసాన్ - జై జవాన్" థీమ్ తో నిర్వహించిన రైతు బజార్ ఫుడ్ పేస్ట్ కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ... దేశానికి రైతు, సైనికులు ఇద్దరూ ముఖ్యమే నని, రైతు - సైనికుడి ఆవశ్యకతను పిల్లలకు తెలియజేస్తూ ఇలాంటి వినూత్న కార్యక్రమాలను నిర్వహించిన స్కూల్ యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూది మెట్ల సోమేష్ యాదవ్, నాయకులు సంపత్ గౌడ్, చైర్మన్ నల్లపాటి వెంకటేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల

# పంపిణీ చేసిన జువ్వాడి నర్సింగ్ రావు



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి క్రైమ్ ప్రతినిధి నవంబరు 30:** మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగ్ రావు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ 28 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 10 లక్షల 19500 రూపాయల చెక్కులు పంపిణీ చేశారు పేద ప్రజలు ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొంది వారికి కొంత మేర సహాయం చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ నిధుల ద్వారా కొంతమేర సహాయం చేసినట్టు అవుతుందని ఈ ప్రజా పాలన ప్రభుత్వం అత్యధికంగా ఇస్తుందని దీనిని ప్రైవేటు హాస్పిటల్ లలో చికిత్స పొందిన వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, మండల అధ్యక్షులు తిప్పి రెడ్డి అంజిరెడ్డి మహేందర్ రెడ్డి ఎలాల జలపతి రెడ్డి కౌన్సిలర్ యమ రాజయ్య, ఎర్రోళ్ల హనుమాన్ లు, జెట్టి లక్ష్మణ్ కో ఆప్షన్ సభ్యులు మార్గం గంగాధర్ మాధవరెడ్డి చర్లపల్లి రాజేశ్వర్ గౌడ్ నర్సాగౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కొత్తగా ఏర్పాటైన జనం-మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో మహా అన్నదాన కార్యక్రమం...





**షణ్ముఖ వెలుగు భద్రాద్రి కొత్త గూడెం ప్రతినిధి నవంబరు 28:** ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరింటెండెంట్ కె.కిరణ్ కుమార్ బి.కిరణ్ కుమార్ ల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటైన జనం-మనం ఫౌండేషన్ వారు మహా అన్న దానం కార్యక్రమం నిర్వహించారు వృద్ధులకు మతిస్థిమితం లేని వారికి పండ్లు స్వీట్లు అన్న దానం కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా జనం-మనం ఫౌండేషన్ అధ్యక్షులు ఆదూరి సునీత,ఉపాధ్యక్షులు ఎమ్.డి పసిద్దీన్,ప్రధాన కార్యదర్శి కంభంపాటి దాసు,సహాయ కార్యదర్శి కంభంపాటి గాంధీ లకు భోజనం అందజేసిన జనం-మనం ఫౌండేషన్ వారికి ఖమ్మం జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ సిబ్బంది,ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## రైతు పండుగను వీక్షించిన కాంగ్రెస్ నేతలు - రైతులు



**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూరల్ ప్రతినిధి నవంబర్ 30:** తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం మహబూబ్ నగర్ లో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "రైతుల పండుగ" కార్యక్రమాన్ని "తెలంగాణ ప్రభుత్వం రైతు-నేస్తం" వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హుజురాబాద్ రైతు వేదికలో తీలకించిన హుజురాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న హుజురాబాద్ మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లూరి కిరణ్ కుమార్ లంకదాసరి లావణ్య మేకల తిరుపతి యేముల పుష్పలత సందమల్ల బాబు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మిడిదొడ్డి రాజు హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ బండారి సదానందం తునికి రవి పెరుమాండ్ల భిక్షపతి దుబాసి బాబు సమ్మెట సంపత్ ఎండి చాంద్ పాషా లొకిని రాజుతో పాటు అగ్రికల్చర్ అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడూరు స్వామి రెడ్డి గంటా కిరణ్ రెడ్డి పుల్ల రాధ కదారి తిరుమల సొల్లు సునిత బుర్ర రేణుకా నర్సింగ్ ఏనుగు తిరుపతి రెడ్డి మేకల రాజ్ కుమార్ చిదురాల సునిత తదితరులు పాల్గొన్నారు.

## గడ్డివాము దగ్ధం... తృటిలో తప్పిన ప్రమాదం



**షణ్ముఖ వెలుగు అనంతగిరి ప్రతినిధి నవంబరు 29:** సూర్యాపేట జిల్లా అనంతగిరి మండల పరిధిలోని గొండ్రియాల గ్రామంలో విద్యుత్ తీగలు తగిలి గడ్డి మోపు లు దగ్ధమైన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. గ్రామస్థులు తెలిపిన సమాచారం ప్రకారం గ్రామంలో మల్లెల అప్పయ్య అనే రైతు గడ్డి వాములు ట్రాక్టర్ ద్వారా తరలిస్తుండగా ఇంటి దగ్గరకు రాగానే పైన ఉన్న విద్యుత్తు తీగలు అంటుకొని మంటలు చెలరేగాయి ప్రమాదాన్ని గమనించిన రైతు చాకచక్యంగా వ్యవహరించి రైతు ట్రాక్టర్ లిఫ్ట్ సాయంతో గడ్డి మోపు లను కింద పడి వేయడం జరిగింది . ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో గ్రామాల్లో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు సుమారు 10 వేల రూపాయలు మేర ఆస్తి నష్టం జరిగిందని ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరారు

## సీఎం వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న కూన గోవర్ధన్




**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి నవంబరు 30:** మెట్ పల్లి మండలం బండలింగాపూర్ గ్రామం లో ఈరోజు పాలమూరులో రైతు పండుగ సీఎం వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో రైతు వేదికలో పాల్గొన్న మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ డైరెక్టర్ సంగు గంగాధర్ రైతులు అగ్రికల్చర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల అర్బన్ గురుకుల పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి నవంబరు 30:** జగిత్యాల అర్బన్ గురుకుల పాఠశాలను పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటి పర్తి జీవన్ రెడ్డి యువజన కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా తరగతి గదులు పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. హాస్టల్ లో వసతుల పై ఆరా తీశారు. వంటశాల ను పరిశీలించారు. నిత్యం పెట్టే మెనూ లో వడ్డించే ఆహార పదార్థాలపై ఆరా తీశారు. నిరుపేద విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన అర్బన్ గురుకుల పాఠశాల కు పర్మనెంట్ వసతి గృహం ఏర్పాటు చేయకపోవడం తో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. కనీస వసతులు మూత్ర శాలలు, వంటగది తరగతి గదుల కొరత ఉన్నది. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా వసతులు లేకపోవడం తో విద్యార్థులు ఇతర పాఠశాలలకు తరలి వెళ్తున్నారు. కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి అర్బన్ గురుకుల పాఠశాలను మరో చోటుకి తరలించేలా కృషి చేస్తామన్నారు. మౌలిక వసతుల కొరతతో ఇబ్బంది పడుతున్న అర్బన్ గురుకుల పాఠశాలను ఎస్టీ హాస్టల్ లో గతంలో ఉన్న ఎస్పీ కార్యాలయ భవనం లోకి అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ ను తరలించే అవకాశాన్ని పరిశీలించడం తో పాటు జగిత్యాల అర్బన్ మండలం లోని గోపాల్ రావు పేట లో ప్రైమరీ స్కూల్ లో విద్యార్థుల సంఖ్య తగ్గిపోయింది. ఈ పాఠశాల లోకి తరలించే అవకాశం పరిశీలించాలి. అర్బన్ గురుకుల పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించేలా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని జీవన్ రెడ్డి అన్నారు.

## కస్తూరిబా బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జువ్వాడి నర్సింగ్ రావు



**షణ్ముఖ వెలుగు ఇబ్రహీం పట్నం ప్రతినిధి నవంబరు 30** : ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలని ఆకస్మికంగా తనిఖీ చేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎలాంటి సమస్యలు వున్న మా దృష్టికి తీసుకురావాలని తక్షణమే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని జువ్వాడి నర్సింగ్ రావు బాలికల పాఠశాల ఉపాధ్యాయు బృందానికి హామీ ఇచ్చారు

## గ్రామీణ వైద్యుడికి ఘన సన్మానం

వరుసగా మూడోసారి ఉమ్మడి మండల అధ్యక్షులుగా ఎన్నిక

గ్రామీణ వైద్యులందరి సహాయ సహకారాలు లతో ముందడుగు



**షణ్ముఖ వెలుగు పెబ్బేరు నవంబరు 30:** పెబ్బేరు గ్రామీణ వైద్యుల సంఘం ఉమ్మడి మండల అధ్యక్షులుగా వరుసగా మూడోసారి (హ్యాట్రిక్) డాక్టర్ కే ఎం భాషా ఎన్నికైన సందర్భంగా వారి మిత్రులు సితార వెంకటేశ్వర్లు,మరగల రాజశేఖర్, డాక్టర్ వీరయ్య, రాజు కరాటే మాస్టర్ విజయ్ లు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ భాషా మాట్లాడుతూ గ్రామీణ వైద్యుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తానని ఎప్పుడు ఏ ఆపద వచ్చినా తాను ముందు ఉంటానని తెలిపారు గ్రామీణ ప్రాంతాలలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ల చేత ఉచిత క్యాంపులు ఏర్పాటు చేసి పేద ప్రజలకు చికిత్సను అందిస్తామని,
గ్రామీణ వైద్యులు అందరినీ కలుపుకొని పోతానని అన్నారు

## జిల్లాస్థాయి సైన్స్ ఫేర్ లో జెడ్ పి హెచ్ ఎస్ మోడల్ పాఠశాల విద్యార్థుల ప్రభంజనం



**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి నవంబరు 30:** జిల్లాస్థాయి సైన్స్ ఫేర్ లో నర్సంపేట జెడ్ పి హెచ్ ఎస్ మోడల్ పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు.
నర్సంపేట మండలం మహేశ్వరం లోని శివాని పబ్లిక్ స్కూల్ లో నవంబరు నెలలో 26 నుండి 28 వతేదీ వరకు జరిగిన జిల్లా స్థాయి సైన్స్ ఫేర్ పోటీల్లో నర్సంపేట జడ్ పి హెచ్ ఎస్ మోడల్ స్కూల్ నుండి నేచురల్ ఫార్మింగ్ విభాగంలో ప్రొటెక్ట్ ఆఫ్ వైల్డ్ ఫ్రం హంటర్ అనే ప్రాజెక్టును పదవ తరగతి విద్యార్థి బండారి సంజయ్ గణేష్ తృతీయ స్థానంలో నిలిచారు. అదే విధంగా జూనియర్స్ విభాగంలో వేస్ట్ మేనేజ్మెంట్ థీమ్ లో వీల్ చైర్ వ్యాక్యూమ్ క్లీనర్ ప్రాజెక్టుకు బోడ వెంకి 8 వ తరగతి విద్యార్థి ప్రథమ బహుమతి సాధించారు. వీరిద్దరి తో పాటు గైడ్ టీజర్ పి కుమారస్వామి జి సుజాత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం శాంతా కుమారి ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం విద్యార్థులను ప్రశంసించారు. భవిష్యత్తులో మంచి శాస్త్రవేత్తలు మన పాఠశాల నుండి తయారు కావాలని సమాజానికి ఉపయోగపడే కొత్త కొత్త విషయాలను కనుగొని మంచి స్థాయిలో నిలబడాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలతో పాటు ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మెట్ పల్లి గురుకుల పాఠశాల ను సందర్శించిన జువ్వాడి కృష్ణారావు



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి క్రైమ్ ప్రతినిధి నవంబరు 30:** మెట్ పల్లి పట్టణంలోని గురుకుల పాఠశాలను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు శనివారం సందర్శించారు మెట్ పల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస్ విద్యాధికారి తో కలిసి పాఠశాలను సందర్శించిన కృష్ణారావు పాఠశాల విద్యార్థులకు అందుతున్న భోజనాన్ని పరిశీలించి అనంతరం అధికారులు విద్యార్థులతో కలిసి పాఠశాల లో భోజనం చేశారు ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు మెరుగైన భోజనం తో పాటు అన్ని వసతులతో కూడిన విద్యను అందించడమే లక్ష్యంగా పనిచేస్తుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెట్టి లింగం బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి పెరమాండ్ల సత్యనారాయణ కోరుట్ల మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం తిరుమల గంగాధర్ మాజీ సర్పంచ్ మాజీ కౌన్సిలర్ లు కొమిరెడ్డి లింగారెడ్డి ఎర్రోళ్ల హనుమాన్ లు జీవన్ రెడ్డి తదితరులు ఉన్నారు

# మతి భ్రమించి పిచ్చి కూతలు కూస్తున్న కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మంచి సైకాలజిస్ట్ డాక్టర్ కు చూయించుకోవాలి

ఇచ్చిన మాట ప్రకారం షుగర్ ఫ్యాక్టరీని త్వరలో తెరిపిస్తాం

జువ్వాడి నర్సింగ్ రావు



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి నవంబరు 30:** మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం రోజు కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగ్ రావు పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షునిగా షుగర్ ఫ్యాక్టరీ దగ్గర నిద్ర చేసి రైతుల కష్టాలు చూసి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తామని ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక షుగర్ ఫ్యాక్టరీ బకాయి 170 కోట్లు చెల్లించిందని షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరించడానికి నియమించిన కమిటీ ద్వారా త్వరలో ఫ్యాక్టరీని తెరిపిస్తామని అన్నారు ఈ షుగర్ ఫ్యాక్టరీ ని గత ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత 100 రోజుల్లో ఫ్యాక్టరీ తెరిపిస్తామని లేకపోతే ఉరి వేసుకుంటానని దొంగ హామీ ఇచ్చి గెలిచి చెరుకు రైతులను మోసం చేశారని కానీ ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం షుగర్ ఫ్యాక్టరీ బకాయిలు చెల్లించిందని అన్నారు గత ప్రభుత్వం ఉద్యోగులకు 15 వ తారీకు వరకు జీతాలు రాలేదని మా ప్రజా పాలన ప్రభుత్వం వచ్చాక ఒకటో తారీకు జీతాలు వస్తున్నాయని రైతులను ఉద్యోగస్తులను ప్రజలను నిరుద్యోగులను మోసం చేసి ఇంటింటికి ఒక ఉద్యోగం దళితులకు మూడు ఎకరాల భూమి ఇల్లు లేని అందరికీ డబల్ బెడ్ రూం స్కాలర్షిప్ లు విద్యార్థులకు ఇవ్వకుండా కూడా మోసం చేసిందని మూడేళ్ల నుంచి నా ఫోను కూడా ట్యాపింగ్ చేశారని, ప్రస్తుత ఎమ్మెల్యే సంజయ్ పొద్దున ఒక మాట సాయంత్రం ఒక మాట మాట్లాడుతున్నాడని ఆయన మానసికంగా సైకాలజిస్టు కు చూయించుకుని ఆరోగ్యం సరి చేసుకోవాలని ప్రజా పాలన కొత్తగా ఉద్యోగాలు రైతులకు రుణమాఫీ అభివృద్ధి పనులను చూస్తూ తట్టుకోలేక ఆందోళన చెందుతున్నారని కాంగ్రెస్ పార్టీ గల్ఫ్ లో మృతి చెందిన బాధితులకు ఐదు లక్షల రూపాయలు ప్రజా ప్రభుత్వం ఇవ్వగా దానిని చెక్కులు పెంచుతున్నారని కానీ ఇది ప్రజా పాలన ప్రభుత్వంలో చేస్తున్న అభివృద్ధి పని ప్రజలకు తెలపడం లేదని పది సంవత్సరాలు పాలన చేసి అవినీతి అప్పులు చేసిన ప్రభుత్వం ఒక్క సంవత్సరంలో ఇంత అభివృద్ధి చేసిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అని అన్నారు. ఇక్కడ ఎమ్మెల్యే నేను స్టేట్ నాయకుడిని అని చెప్పుకుంటున్నారని అది ప్రజలు గుర్తించాలని అలాగే అభివృద్ధిని అభివృద్ధి గా చూడాలని తప్పులుంటే తెలుపాలని కానీ ఆరోపణలు చేయడం తగదని అన్నారు.

ఈ కార్యక్రమంలో మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు జెట్టి లింగం మండల కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పి రెడ్డి అంజిరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరు మహేందర్ రెడ్డి కౌన్సిలర్ యామ రాజయ్య సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎర్రోళ్ల హనుమాండ్లు యాదవ్ జగిత్యాల జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు ఎల్లాల జలపతి రెడ్డి యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జెట్టి లక్ష్మణ్ మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు మార్గం గంగాధర్, పొన్నాల మాధవరెడ్డి మెట్ పల్లి మాజీ సర్పంచ్ పూదరి నర్సాగౌడ్ చర్లపల్లి రాజేశ్వర్ గౌడ్ ,పాలెపు నీల ముఖీం, సలీం పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుమ్మనపల్లి రాంప్రసాద్ గాదె రాజారెడ్డి ఉల్లెందుల రమేష్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలి

సీపీఎం కేంద్రకం సభ్యులు జీ నాగయ్య




**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి నవంబరు 30**

ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జీ నాగయ్య పిలుపునిచ్చారు. సిపిఎం వరంగల్ జిల్లాలో 20 వ మహాసభలలో భాగంగా రెండవ రోజు సిటిజన్ క్లబ్ లో ఈసంపల్లి బాబు భూక్యా సమ్మయ్య నలిగంటి రత్నమాల అధ్యక్షతన జరిగాయి. ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జీ నాగయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో స్వేచ్ఛ ఉంటుందని సచివాలయానికి ఉన్న గేట్లను తొలగించారన్నారు. రాష్ట్ర ప్రజలకు ఏడవ గ్యారెంటీ అయినా స్వేచ్ఛను ప్రజలకు అందిస్తారని చెప్పి నేడు మాత్రం కెసిఆర్ ప్రభుత్వం అనుసరించిన విధానాలను రేవంత్ ప్రభుత్వం అనుసరిస్తుందని ఆరోపించారు. ప్రశ్నించే గొంతులను అక్రమంగా అరెస్టు చేస్తూ వారిపై కేసులు పెడుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీ లు అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి 11 మాసాలు అవుతున్న నేటికీ ఇచ్చిన అన్ని వాగ్దానాలు అమలు చేయలేదన్నారు. రైతాంగానికి రెండు లక్షల రుణమాఫీ రైతు భరోసా వ్యవసాయ కార్మికులకు ఏడాదికి రూ 12,000 మహిళలకు రూ 2500 పేదల ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయల సహాయం వంటి హామీలు నేటికీ అమలుకు నోచుకోలేదు అని అన్నారు. హామీల అమలుకు బలమైన పోరాటాలు నిర్మిస్తామని హెచ్చరించారు.
కేంద్రంలో గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పనంగా కట్టబెడుతుందని ఆరోపించారు. అంబానీ ఆదాని ని లకు రాయితీలు ఇస్తూ పేదలపై అనేక భారాలు మోపోతున్నారని విమర్శించారు. లాభాలలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారని ఆరోపించారు. దేశంలో ఉన్న మెజార్టీ ప్రజలు ఆకలితో అలమటిస్తుంటే అంబాని అదాని ల ఆస్తులు మాత్రం వేల కోట్లకు పెరుగుతున్నాయని అన్నారు. బిజెపి దేశంలో అధికారంలోకి వచ్చిన ఈ పది సంవత్సరాల కాలంలో ప్రజలపై మత భావాలను రుద్దుతూ దేశంలో ఐక్యంగా ఉన్న హిందూ ముస్లిం క్రైస్తవ దళితుల మధ్యన చిచ్చు పెడుతూ మతోన్మాదాన్ని పెంచి పోషిస్తుందని విమర్శించారు.
సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజలపై ధరల భారం పడుతుందన్నారు. మహిళలకు రక్షణ కరువైందని విమర్శించారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు మహిళలు పట్ట పగలు కూడా నడిచే పరిస్థితి లేదన్నారు. మహిళలపై జరుగుతున్న హత్యలు అత్యాచారాలు లైంగిక వేధింపులను నివారించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా వైఫల్యం చెందాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సరైన తిండి లేక మహిళలు రక్తహీనతతో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలు, మధ్య తరగతి ప్రజలు పెరిగిన అన్ని రకాల నిత్యావసర వస్తువుల ధరల మూలంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజల మీద ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా విద్య, వైద్యం ప్రజలకు ఉచితంగా అందించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు అయ్యేంత వరకు ప్రజా పోరాటాలకు ప్రజలు సిద్ధం కావాలని ప్రజలకు ఎర్రజెండా ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు.
ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు కోరబోయిన కుమారస్వామి సింగారపు బాబు హన్మకొండ శ్రీధర్ నమిండ్ల స్వామి బోళ్ల సాంబయ్య ముంజాల సాయిలు ఆరూరి కుమార్ బషీర్ తదితరులు పాల్గొన్నారు.

# రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే





తుంగతుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యం

రైతు పండుగ కార్యక్రమంలో పాల్గొన్న తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు

**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు నవంబరు 30:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పరిపాలన విజయోత్సవం లో భాగంగా మహబూబ్ నగర్ జిల్లా ఆస్తిమాపూర్ లో నిర్వహించిన రైతు పండుగ రైతు బహిరంగ సభ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సందేశాన్ని రైతు పండుగ ముగింపు వేడుకలలో రైతులకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సర కాలంలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సందేశాన్ని రైతులతో పాలు పంచుకున్న సందర్భంలో అడ్డ గూడూరు మండల కేంద్రంలో రైతు వేదికలో జరిగిన వీడియో కాన్ఫరెన్స్ కాల్ లో పాల్గొన్న తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామే లు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామేలు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కాలంలో వ్యవసాయ రంగానికి అధిక మొత్తంలో నిధులు కేటాయించిందని అన్నారు. రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ అన్నారు. బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో చేయలేని పని కాంగ్రెస్ 10 నెలల్లో చేసి చూపెట్టింది అని అన్నారు. తను ఎమ్మెల్యే కాకపోతే ఈ ప్రాంతంలో పిడికెడు ఇసుక కూడా ఉండకుండా తరలించేవారని అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే నా లక్ష్యం బునాది గాని కాల్వ 267 కోట్లతో టెండర్ పూర్తి అయిందని అన్నారు త్వరలోనే పనులు ప్రారంభం అవుతాయన్నారు. తిరుమలగిరి లో ఇంటిగ్రేటెడ్ స్కూల్, మోత్కూర్ లో డిగ్రీ కాలేజ్ మంజూరు చేయడం జరిగిందన్నారు.గురజాల నుంచి చౌళ్ల రామారం వరకు 25 కోట్లతో రోడ్డు పనులు జరుగుతున్నాయన్నారు. అడ్డ గూడూరు మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఏడి పద్మావతి, ఏవో పాండురంగ చారి,ఏ ఈ ఓ లు దయాకర్, నవనీత,అక్షర ఏపీవో వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగాల నర్సిరెడ్డి, ఇటికాల చిరంజీవి, వల్లంపట్ల రవీందర్, బొమ్మగాని లక్ష్మయ్య, నిమ్మనగోటి జోజి,బాలెంల సాగర్, పాశం సత్యనారాయణ,చిత్తలూరు సోమన్న, బాలెంల సైదులు, చుక్క యాదగిరి, బాలెంల సురేష్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు

## జమ్మికుంట ప్రభుత్వ

# ఆసుపత్రికి గుండె వైద్యుడు ఎంతో అవసరం

**సామాజిక కార్యకర్త సబ్బని వెంకట్....**




**షణ్ముఖ వెలుగు జమ్మికుంట ప్రతినిధి నవంబరు 30:** జమ్మికుంట ప్రభుత్వాసుపత్రి ని శనివారం ప్రముఖ సామాజికవేత్త, మల్టీ నేషనల్ కంపెనీ 'జెన్ ప్యాక్ట్' గ్లోబల్ వైస్ ప్రెసిడెంట్ సబ్బని వెంకట్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రి కనీస వసతులకు నోచుకోక పోవడం సరికాదన్నారు. ఆస్పత్రిలో గుండె వైద్య నిపుణుడు ఉండాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. ఇటీవల మృతి చెందిన అధికార పార్టీ నాయకుడు తుమ్మేటి సమ్మిరెడ్డి, హుజురాబాద్ కు చెందిన అడ్వకేట్, జర్నలిస్ట్ శ్యామ్.. మైనర్ గుండెనొప్పి వల్ల మృతి చెందారని వారికి సరైన సమయంలో తగు వైద్యం అందినట్లు అయితే బతికే వారని పేర్కొన్నారు. హుజురాబాద్ తో పాటు జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రుల్లో కార్డియాలజిస్ట్ ఉండాలని స్థానిక నియోజకవర్గ నాయకులు ఎందుకు ప్రభుత్వాన్ని అడగడం లేదని ప్రశ్నించారు. కరీంనగర్, హన్మకొండ జిల్లా కేంద్రాల నడుమ ఉన్న హుజురాబాద్ నియోజకవర్గం ఇంకా ఎందుకు అభివృద్ధి చెందడం లేదని విద్య, వైద్యం ఉపాధి పైన దృష్టి సారించాలని సూచించారు. విద్య, ఉపాధి ప్రభుత్వ పరిధిలో ఉన్నప్పటికీ వైద్యం విషయమై వ్యవస్థలో నిర్లక్ష్యం వహించడం సరికాదని వెల్లడించారు. స్థానిక ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సీఎం ఆర్ఎఫ్ చెక్కుల కోసం కొట్టాడు కోవడం సరికాదని అభిప్రాయపడ్డారు. హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలో మెడికల్ కాలేజీ, కంపెనీల ఏర్పాటు కోసం నాయకులు ఎందుకు అడగడం లేదని ప్రశ్నించారు. సమర్థ వంతులైన మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు లకు ఈ విషయమై ఎందుకు వినతి పత్రాలు సమర్పించడం లేదని అడిగారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే సిబ్బందికి సైతం ఫిట్ నెస్ టెస్టులు ఉండాలని అభిప్రాయపడ్డారు.

# అవినీతి రహిత దేశమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలి





**– ఘట్ కేసర్ మున్సిపల్ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్**

**షణ్ముఖ వెలుగు సిటి ప్రతినిధి నవంబరు 30:** ఘట్ కేసర్ మున్సిపల్ పరిధిలో లింగపురం లో పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన విజిలెన్స్ అవేర్ నెస్ వీక్ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఘట్ కేసర్ మున్సిపల్ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, బీ బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ అవినీతి రహిత దేశమే లక్ష్యంగా ప్రతి పౌరుడు పని చేయాలని ప్రతి ఒక్కరి మీద బాధ్యత ఉంటుందని,కావున ఇట్టి విజిలెన్స్ ద్వారా అవినీతి రహిత భారత్ నీ తయారు చేసుకోవాలని ప్రతి ఒక్కరికీ సూచిస్తూ విజిలెన్స్ అవేర్ నెస్ వీక్ తన అచంచలమైన సమగ్రతకు భారతదేశపు ఉక్కు మనిషి'గా పిలువబడే సర్దార్ వల్లాభాయ్ పటేల్ పుట్టిన వారంలో జరుపుకుంటారు. కొత్త భారతదేశం కోసం భారత ప్రభుత్వ దార్శనికత కు అనుగుణంగా, సెంట్రల్ విజిలెన్స్ కమీషన్, దేశం యొక్క అగ్రగామి సమగ్రత అధికారంగా, ప్రజా పరిపాలనలో సమగ్రత, పారదర్శకత మరియు జవాబుదారీతనాన్ని పెంపొందించడానికి వివిధ కార్యక్రమాలను చేపట్టింది. కమిషన్ యొక్క బహుముఖ విధానంలో విజిలెన్స్ అవేర్ నెస్ వీక్ పాటించడం చాలా కీలకమైన అంశం. అవినీతికి వ్యతిరేకంగా పోరాటంలో భాగస్వాములందరూ సమిష్టి భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం ఉనికి, కారణాలు,గురుత్వాకర్షణ,అవినీతి ముప్పు గురించి ప్రజలకు అవగాహన కల్పించడం దీని ప్రాథమిక వ్యూహాల్లో ఒకటి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి,మాజీ వార్డు సభ్యులు అనిత నర్సింహ నాయకులు గోవర్ధన్, మల్లా రెడ్డి,లింగపురం ప్రజలు,పవర్ గ్రీడ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 1 నుంచి 9 వరకు ఘనంగా

# ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల నిర్వహణు

**జిల్లా కలెక్టర్ బి, సత్య ప్రసాద్**



**షణ్ముఖ వెలుగు జగిత్యాల, జిల్లా ప్రతినిధి నవంబరు 30:** డిసెంబర్ 1 నుంచి 9 వరకు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణం లో ఘనంగా ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు నిర్వహిస్తున్నట్లు జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 1 న విద్యా శాఖ ఆధ్వర్యంలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలల రెండవ దశ నిర్మాణాల శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహిస్తామని, పాఠశాల విద్యార్థులకు స్వీట్లు పంపిణీ, వ్యాసరచన పోటీలు నిర్వహిస్తామని, సీఎం కప్ పేరిట క్రీడా పోటీల నిర్వహణ ఉంటుందని అన్నారు. డిసెంబర్ 2 న 16 నర్సింగ్ కాలేజీలు, 28 పారామెడికల్ కళాశాలలను,213 నూతన అంబులెన్స్ , 33 ట్రాన్స్ జెండర్ ల క్లినిక్ లు ప్రారంభిస్తారని అన్నారు. డిసెంబర్ 3 న హైదరాబాదులో నిర్మించిన ఆరాంఘర్ నుంచి జూ పార్క్ ఫ్లై ఓవర్, 485 ఎం.ఎల్.డి సామర్థ్యం గల 6 ఎస్టిపి, 150 కోట్లతో చేపట్టిన సుందరీకరణ పనులు, 17 కోట్లతో చేపట్టిన వర్షపు నీరు నిల్వ స్ట్రక్చర్స్ ప్రారంభిస్తారని, అదే సమయంలో కేబీఆర్ పార్క్ వద్ద మల్టీ లెవెల్ ఫ్లైఓవర్ పనులు, 5942 కోట్లతో చేపట్టే హెచ్.సి.ఐ.టి.ఐ పనులు, 586 కోట్లతో చేపట్టే ఎస్.ఎన్.డి.పి పనులు శంకుస్థాపన జరుగుతుందని అన్నారు. జిల్లాలోని మున్సిపాలిటీల్లో కార్యాలయాల్లో విద్యుత్ దీపాలంకరణ చేయడం, మున్సిపల్ కార్మికులకు హెల్త్ క్యాంప్ ల నిర్వహణ, పారిశు ధ్య సిబ్బందికి అవసరమైన సేఫ్టీ ఎక్విప్మెంట్, పిపిఈ పంపిణీ , అమృత పనులకు శంకుస్థాపన చేయడం జరుగుతుందని అన్నారు.

డిసెంబర్ 4న హైదరాబాదులో తెలంగాణ ఫారెస్ట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ బోనా నెక్ శంకుస్థాపన, వర్చువల్ సఫారీ థీం పార్క్, వృక్ష పరిచయ క్షేత్రం ప్రారంభిస్తారని, అదే రోజు సాయంత్రం పెద్దపల్లి జిల్లాలో బహిరంగ సభ నిర్వహించి 9007 మంది అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేస్తారని తెలిపారు. డిసెంబర్ 5 న హైదరాబాద్ మాదాపూర్ లో మహిళా శక్తి బజార్ ప్రారంభోత్సవం, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం విజయాల పై శివశక్తి మహిళా సంఘాలలో చర్చ నిర్వహించాలని అన్నారు. డిసెంబర్ 6 న యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ప్రారంభోత్సవం, 244 సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన ఉంటుందని అన్నారు. డిసెంబర్ 7 నుంచి 9 వరకు హైదరాబాదులో ఘనంగా వేడుకలు జరుగుతాయని అన్నారు. డిసెంబర్ 7 న స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్, విద్యుత్ శాఖకు నూతన ఎమర్జెన్సీ రెస్పాన్స్ వాహనాలు ప్రారంభిస్తామని అన్నారు. డిసెంబర్ 8 న ఏఐ నగరానికి శంకుస్థాపన, 7 నూతన ఏఐ ఇన్నిసేటివ్, 130 నూతన పౌర సర్వీసులు, కమలాపురం ఫ్యాక్టరీ పునరుద్ధరణ మొదలగు 15 పరిశ్రమలతో ఎమ్ఓయూలు, స్పోర్ట్ యూనివర్సిటీ కు శంకుస్థాపన ఉంటుందని, డిసెంబర్ 9 న హైదరాబాద్ సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహాన్ని లక్ష మంది మహిళల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని తెలిపారు. ప్రజా పాలన ప్రజా దినోత్సవ కార్యక్రమాలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు

## అక్రమంగా ఇసుక ను తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**షణ్ముఖ వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబరు 30:** ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఓ ట్రాక్టర్ ను పోలీస్ సిబ్బంది గస్తీ నిర్వహిస్తుండగా గ్రామ శివారులో కేజీ బీవీ స్కూల్ దగ్గర పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వనపర్తి జిల్లా మదనా పురం మండలం తీర్మాలయాపల్లి గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ కోట్ల తరుణ్ తండ్రి నాగన్న వద్ద ఇసుక రవాణా చేయుటకు ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేవు. యజమాని గోపాల్ అక్రమంగా దొంగతనం గా ఊక చెట్టు వాగులో ట్రాక్టర్ నింపుకొని గ్రామంలో అమ్ము కొనుటకు వెళ్లుచుండగా సంఘటన స్థలానికి చేరుకొని అక్రమంగా రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్ ను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి ట్రాక్టర్,యజమానిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శేఖర్ రెడ్డి తెలిపారు. ఎవరైనా చట్టానికి వ్యతిరేకంగా అక్రమంగా ఇసుకను తరలించినచో వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.




## ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గం

**సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య**

**సిపిఎం వరంగల్ జిల్లా 20 వ మహాసభలు**







**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి నవంబరు 29:** ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గమని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య అన్నారు. నర్సంపేట పట్టణంలో సిపిఎం వరంగల్ జిల్లా 20 వ మహాసభ బహిరంగ సభ సీపీఎం నర్సంపేట పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ అధ్యక్షతన నిర్వహించారు ముఖ్య అతిథిగా హాజరైన సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య మాట్లాడుతూ బిజెపి పాలనలో దేశంలో అనేక వైష్యమ్యాలు సృష్టించిందని అన్నారు. దేశ ప్రజల్లో స్వేచ్ఛ స్వాతంత్ర్యం లౌకిక విధానం ఫెడరల్ స్ఫూర్తిని నింపిన భారత రాజ్యాంగాన్ని మార్చి మనవాదాన్ని బలవంతంగా రుద్దాలనే ప్రయత్నం బిజెపి దాని అనుబంధ సంస్థ ఆర్ ఎస్ ఎస్ చేస్తుందని ఆవేదన వెలిబుచ్చారు. భిన్న సంస్కృతులకు సాంప్రదాయాలకు ఆచార వ్యవహారాలతో కలిగిన సువిశాల భారత దేశంలో మతం అనే రంగును పూసి మనుషుల మధ్యన విభజనలు తీసుకురావడానికి ప్రయత్నిస్తుందని అన్నారు. దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి ప్రయత్నిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ ప్రైవేటు పరం బిజెపి మోడీ ప్రభుత్వం చేస్తుందని తెలిపారు. మరోవైపు నిత్యావసర వస్తువుల ధరలు పెంచి సామాన్య ప్రజల జీవితాలతో వారి బ్రతుకులతో ఆటలు ఆడుతున్నారని విమర్శించారు. మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తున్న వారిపై దేశ వ్యతిరేకులు గా ముద్రవేసి జైల్లో పెడుతూ దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ అమలు చేస్తుంది. మోడి ప్రభుత్వం తీసుకువచ్చిన రైతు వ్యతిరేక నల్ల చట్టాలకు వ్యతిరేకంగా దేశ రాజధాని ఢిల్లీలో సుదీర్ఘ కాలం రైతాంగం ఆందోళన చేస్తే వ్రాత పూర్వక హామీలిచ్చి నల్ల చట్టాలను విరమించుకున్న మోడీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఈ రోజు వరకు అమలు చేయలేదని అన్నారు. దేశంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందని ఈ ప్రజాసమస్యలను పక్కదారి పట్టించేందుకు మోడి ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. మోడీ ప్రభుత్వ విధానాలను వెనక్కి కొట్టడానికి ఉద్యమాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు . రాష్ట్రం లో గత సంవత్సరం అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయడం లో జాప్యం చేస్తోందన్నారు. పూర్తి స్థాయిలో రైతుల రుణమాఫీ పూర్తి కాలేదని రెండు వ్యవసాయ సీజన్ లు పూర్తి అయినప్పటికీ రైతు భరోసా అందడం లేదని అన్నారు. ఆరు గ్యారెంటీ లు అని చెప్పి ప్రజలకు భ్రమలు కల్పించి ఇప్పుడు అమలు చేయడం లో నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. ఈ హామీల అమలుకు ప్రజలను ఐక్యం చేసి పోరాటల్లోకి తీసుకు రావాల్సిన అవసరం ఉందని అన్నారు. వరంగల్ జిల్లాలోని నర్సంపేటలో కమ్యూనిస్టుల పూర్వ వైభవం తీసుకురావాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు సీపీఎం వరంగల్ జిల్లా 20 వ మహాసభల సందర్భంగా అమరవీరుల స్థూపం నుండి అంగడి సెంటర్ వరకు ఎర్ర చీరలు టీషర్ట్ లతో డప్పులు కోలాటాల తో మహిళలు ముందు భాగంగా ఉండి డ్యాన్స్ లు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జీ నాగయ్య పోతినేని సుదర్శన్ రాష్ట్ర నాయకులు జీ రాములు కాసు మాదవి జిల్లా కార్యదర్శి చింతామల్ల రంగయ్య జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈసంపెల్లి బాబు భూక్య సమ్మయ్య కోరబోయిన కుమారస్వామి నలిగంటి రత్నమాల జిల్లా కమిటీ సభ్యులు నమిండ్ల స్వామి బషీర్ పట్టణ నాయకులు గడ్డమీది బాలకృష్ణ కందికొండ రాజు ఇప్ప సతీష్ ఎండీ ఫరిదా వజ్జంతి విజయ బిట్ర స్వప్న నాగమణి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై కారు ఢీ కొని వ్యక్తి మృతి



**షణ్ముఖ వెలుగు అనంతగిరి ప్రతినిధి నవంబరు 29:** కోదాడ, ఖమ్మం జాతీయ రహదారిపై కారు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని శాంతి నగర్ గ్రామంలో చోటు చేసుకుంది. ఎఎస్సై లింగారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని శాంతి నగర్ గ్రామ శివారులో గల శ్రీ వెంకటరమణ రైస్ మిల్ వద్ద లక్కవరం గ్రామానికి చెందిన పనితీ ఏలేసు (65) రోడ్డు దాటుతుండగా కోదాడ నుండి ఖమ్మం వెళ్తున్న కారు ఢీకొని పనితీ ఏలేసు అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడికి భార్య,కొడుకు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృతుడి కుమారుడు తిరుపతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎఎస్సై లింగారెడ్డి తెలిపారు.


On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com